

"అతన్ని నేను కూడా ఎరుగుదును."

అంది వసంత.

"అంటే, అతనంటే నీ ఇష్టమే". అన్నాను పెద్దగా నవ్వు నొలక బోస్తూ.

"ఏమో, ఆ సంగతి నాకేం తెలుసు!?" అని వసంత ఆవలించి చిటికె కూడా వేసుకుని లేచి వెళ్లిపోయింది.

వసంతకి ఇరవై ఆరో ఏడు నడుస్తోంది. అహమ్మదాబాద్‌లో మా బావగారు పనిచేస్తున్న సంస్థలో ఏదో చిన్న వుద్యోగం చేస్తోంది; మూడేళ్ళ నుంచీ ను.

వసంత నా కోడలుకావలసింది, అసలు. ఐదేళ్ల కిందట మా ఆవిడ ద్వారాను మా చెల్లెలి ద్వారానూ ఆ అవకాశం తప్పిపోయింది. నా వృద్ధాప్యంలో నన్ను ఆపేక్షగా చూసుకోగల పిల్ల పరాయిది అయిపోయింది.


"చిదిపి దీపం పెట్టొచ్చు" లాంటి నానుడులు పుట్టడానికి వసంత లాంటి ఆడపిల్లలే కారణం అయివుండాలి. కట్టూ బొట్టూ తలకట్టూ ఆడపిల్ల అందానికి వన్నె తెస్తాయంటారు. కాని వసంత సంగతి వేరు. దాని వొంటికున్న కాంతి, లావణ్యం ఎలాటివంటేను, అది ఎలాంటి బట్ట కట్టుకున్నా ఆ బట్టలకి, తను జుట్టు ఎలా సవిరించుకుంటే ఆ పద్ధతి వన్నెలు తెచ్చి పిగాకా వాళ్లలో ఆ అభిరుచిని ప్రవేశ పెట్టేయి అవి.

సన్నంగా ఉన్నా పుష్టిగా; పొడుగ్గా ఉన్నా లలితంగా; చామన చాయగా ఉన్నా మెరుగ్గా ఉండే వసంత, కేవలం విద్య యొసగిన వినయం వల్ల; పెద్దల యెడ గౌరవం మూలాన్నించి ఏర్పడిన మొహమాటం వల్ల; మా అబ్బాయి మీద తనకున్న ఇష్టాన్నీ నామీద తనకున్న అపేక్షనీ దాచేసుకుని, వాడు చేజారి పోతూ ఉంటే చూస్తూ ఊరుకుండి పోయింది.

అప్పుడు వసంతకి ఇరవై ఒకటి.

బావగారు అహమ్మదాబాద్‌తో ఉద్యోగంలో చేరిన కొత్తల పుట్టింది వసంత. అగ్రహారంలో తాతగారింట్లో దాని బాల్యం గడిచింది. తాతగారూ నాయనమ్మా వసంతని ముద్దు చేసేరేగాని చదవ్వెయ్యలేదు. చదవ్వేస్తే ఉన్నమతి పోతుందని భయం చేత కాదు; ఆడపిల్లలు చదువుకోనేకూడదని ఆ తాతగారు నాయనమ్మా నమ్మడం వల్ల. రెండేళ్ల మా చెల్లెలి అత్తవారితో దెబ్బలాడి దెబ్బలాడగా వసంతని విశాఖపట్నంలో మా ఇంట్లో వుంచి చదువులో ప్రవేశపెట్టడాని కొప్పుకున్నారు. ఏడో యేట బడిలో చేరినా, అప్పటికే వాళ్ల నాయనమ్మ నేర్పిన బాలరామాయణ శ్లోకాలు, సుమతీశతకం, భాస్కర శతకం, కాళహస్తీశ్వర శతకం భర్తృ హరి నీతి శతకం అన్నీ అన్నీ కంఠతా రావడం వల్ల పెద్దబాలశిక్షలో ఉన్నపాటి లోకజ్ఞానం గళగ్రాహి అవడం వల్ల అన్ని క్లాసులోనూ విజ్ఞానదీపంగా వెలిగింది గాని ఇరవై ఒకటో ఏట ఇంకా బి.కాం. సెకండియర్‌లో ఉండిపోయింది.

# ప్రతి రాత్రి వసంత రాత్రి



భమిడిపాటి రామగోపాలం

మా అబ్బాయి అప్పటికి ఎమ్.కాం. ఫస్టుక్లాసులో పాసై, స్టాటిస్టిక్సులో ఒక డిప్లొమా, మేనేజిమెంటులో ఒక సర్టిఫికేటూ సంపాదించుకోడం వల్ల కలకత్తాలో ఒక గొప్ప ప్రయివేటు కంపెనీలో మంచి ఉద్యోగం వచ్చింది. రెండు నెలలు హొటల్లో తిని, మరో రెండు నెలలు వండుకుని తిని ఆలోచనని దెబ్బతీసేటంతగా ఆరోగ్యాన్ని నష్టపోయి జీతం నష్టం మీద సెలవు పెట్టేసి ఇంటి కొచ్చేడు. "అదేమిట్రా నాయనా అలా చీపురు పుల్లలాగై పోయేవూ?" అని మా ఆవిడ వాణ్ణి పొదివి పట్టుకుని కన్నీళ్లు పెట్టుకుంది. "అక్కడ భోజనం సరిగా లేదమ్మా. ముందు, వారం రోజుల్లో నీ చేతి వంటతో అన్నీ మామూలుగా అయిపోతాన్లే" అన్నాడు.

"మన కెలాగూ వంట మనిషుంది కదా, నేను నా ముసలాడితో వెళిపోతానండీ" అంది మా ఆవిడ; పదిరోజుల తరువాత కంపెనీ వాళ్ళిచ్చిన టెలిగ్రాం గాసుకుని వాడు ప్రయాణం అవుతూవుంటేను.

మామూలుగా అయితే "పిల్లాడికి పాతికేళ్లు వెళిపోయాయి కదండీ. ఏ వయస్సులో ముచ్చట ఆ వయసులో జరిగాలి కదా; వాడికి పెళ్లి చేసేద్దామండీ" అనాలసిన మా ఆవిడ ఇలా అనేసరికి శాకు తల తిరిగి పోయింది" నువ్వెళ్తే సమస్య కొంత తీరుతుందనుకో గాని, అలా ఎన్నాళ్లని? వాడికి పెళ్లి చేసేడమే రైటు" అని నేనే అనవలిసొచ్చింది.

"అంత అర్జంటుగా సరైన పిల్ల దొరకొద్దూ?" అంది మా ఆవిడ

"చంకలో పిల్లని పెట్టుకుని ఊరంతా వెతికిందట నీలాటిదే, ఎవత్తో!" అన్నాను.

"హవ్ వ్వ!" అని అరచేతి దొప్పతో నోరు కొట్టుకుంది మా ఆవిడ. "ఎదురు మేనరికం అచ్చిరాదన్న సంగతి కూడా మీకు తట్ట లేదంటే మీ ప్రయోజకత్వం తెలుస్తూనే వుంది. పైగా వసంతకి దేశం కాని దేశంలో ఇల్లు దిద్దుకునే వయస్సేదీ?" అని నా ప్రతిపాదనని వీటో చేసేసింది. సరిగ్గా అప్పుడే అగ్రహారం వెళ్లిన మా బావగారూ, చెల్లెలూ వసంతా దిగేరు; అహమ్మదాబాదు వెళ్తూ. మా చెల్లీ మా ఆవిడా చెరో అయిదువందల నోళ్లు పెట్టుకుని వసంతకి మా అబ్బాయికీ పెళ్లిచెయ్యడం శ్రేయస్కరం కాదని వేనోళ్లతో ఖండించేరు. వీళ్ల దృక్పథం మారాలంటే కొంచెం వ్యవధి కావాలని నేను అనుకుంటూ వసంతకి మెల్లిగా బ్రెయిన్ వాషింగ్ ఇచ్చేను; కలకత్తా లాంటి నగరంలో చిలకలూ గోరింకలూ ఎంత ఆనందంగా గడుపుతాయో చెప్తూ మా అబ్బాయి మంచితనం గురించి ప్రశంసలు చేస్తూ. "పో మామయ్యా, నన్నడుగుతా వేమిటి?" అని వసంత మొహం అటు తిప్పుకుని ముసిముసిగా నవ్వుకునే స్థితికి తీసుకొచ్చిన వేళకి "ఇక్కడొక మంచి సంబంధం కుదిరేటట్టుగా వుంది గనకా; వసంతకి ఈ పదోతారీకు నుంచీ వేసంగి సెలవలే కనకా డబ్బు ఖర్చు ఎక్కువైనా సరే పదకొండో తారీకు ఫ్లయిట్ లో దాన్ని ఇక్కడికి పంపించు" అంటూ బావగారు రాసిన ఉత్తరం వచ్చింది.

ఆ తరువాత నెలరోజులకి అహమ్మదాబాదు నుంచి వసంతా, కలకత్తానుంచి మా వాడు పనిచేస్తున్న కంపెనీ జనరల్ మేనేజరు శేషాద్రి గారూ ఒక్కరోజునే విశాఖపట్నం చేరడం; శేషాద్రిగారు వాళ్లమ్మాయీ మా అబ్బాయీ ఒకరొకరు బాగా యిష్టపడిన సంగతి చెబుతూ "ప్రస్తుత పరిస్థితుల్లో మీ అబ్బాయి మా అమ్మాయిని పెళ్లిచేసుకోడం ఉత్తమం" అని నచ్చచెప్పడం అయింది. "మీ వాడు రెండునెలల్లో డిప్యూటీ మేనేజరు కావడం నా పూచీ. పైగా, మాకున్నది ఒక్క ఆడపిల్ల! అంచేత అతను వేరే ఇల్లు కట్టుకో అక్కర్లేదు. అతను తెచ్చుకునే జీతం నెలనెలా మొత్తం మీకు పంపేసినా దేనికీ యిబ్బంది పడడు" అన్నాడు శేషాద్రి గారు మా ఆవిడతో డెరక్టుగా.



'ఆయనే మిటంటున్నారు సీతారామయ్యా?" అంది వసంతనాతో, ఎవళ్ళూ లేకుండా చూసి.

"ఆఁ, ఏదో పెళ్లి సంబంధం లేవే; బావకి!" అన్నాను తేలిగ్గా.


"బావని అడగక్కర్లేదా?" అని వసంత అడిగిన ప్రశ్న నాకు గట్టిగా గుచ్చుకుంది గాని మా ఆవిడా మా అబ్బాయీ కలిసి ఆ సూచిక ముల్లుని సునాయాసంగా తీసేసేరు.

నాటికి నేడు బావగారు చెప్పి చెయ్యకుండా వసంతని తీసుకుని హటాత్తుగా దిగేరు.

"ఏమిటి మేనరికం అని మావాళ్లే అప్పట్లో వొదిలేశారు. గోత్రం వొకట్టై పోయిందని సుబ్బారావుగారబ్బాయిని జార్చేసేరు. వియ్యాగులం ఇంట్లో ఎలా ఇమ్మొస్తామంటూ సీతారామయ్యగారి పిల్లాణ్ణి కాదనేసేరు. వసంత అంటే నాకెంత వాత్సల్యం ఉన్నా, మీరందరూ కూడి ఇలా నేను తెచ్చిన ప్రతిసంబంధాన్నీ తూలగొట్టేస్తూ వుంటే ఇంక నేనేమిటి చేయ్యడం?" అని బావగార్ని విస్మారం ఆడేను.

"అన్నీ నిజమే నయ్యా! పొరపాటే అయిపోయింది. ఇప్పుడు నువ్వు కూడా దీనికి సంబంధాలు చూడ్డం నావల్ల కాదంటూ తప్పుకుంటే అంత దూరం భారాన్నుంచి నేనేం ప్రయత్నాలు చెయ్యగల్ను? దీనికేమో ఇల్లారిలే ఇరవై ఆరేళ్లు వెళిపోతాయి. బీకామ్ పేసెంది కనక దీనికన్నా ఎక్కువ చదివినవాడికే ఇచ్చి చేయ్యాలనుంటుంది. ఆ లెక్కని ఏ ముప్పయ్యేళ్ల వాడో కనీసం పోస్టు గ్రాడ్యుయేటో ఖాళీగా దొరకాలి మనకి. ఇంతకీ వసంత పుట్టడం అయితే మా యింట్లోనే పుట్టినా పెరగడం నీ ఇంట్లోనే కదా! నువ్వే దాని తండ్రివి, అక్కగారే దానికి తల్లి. అంచేత ఇంక ఈ వ్యవహారం నువ్వు తేల్చవలిసిందే తప్ప ఇది నా వల్ల అయ్యేపని కాదు గాక కాదు" అన్నారు బావగారు.

"ఉన్నట్టుండి నేనెక్కడి సంబంధం చూసిగల్ను? పెళ్లికొడుకంటే బీరువాలో ఉన్న ఇస్త్రీ చొక్కా కాదుగదా. పోనీ వసంతని ఇక్కడే వొదిలేసున్నా బావుండేది. చదువైపోయిందని అక్కడికి లాక్కెళ్లేవు. ఉట్టినే కూచోడం ఎందుకని దాని నెత్తిమీదికో ఉద్యోగం తెచ్చి పెట్టేవు. ఆ సాకుతో ఒకటే ఆ నెపం పెట్టి ఒకటే దానికొచ్చిన సంబంధాలన్నీ తూలగొట్టేసేరు. ఇప్పుడుట, నేనుట, వసంతకి సంబంధం చూడాలిట!" అన్నాను.




"అదే చెప్తున్నాను. వారణాసి నరిసింహంగారబ్బాయి కామేశ్వర్రావు ఈ వూళ్లోనే ఏదో ఉద్యోగం చేసుకుంటున్నాడని తెలిసింది నాకు. అతనికింకా పెళ్లికాలేదుట. కిందటేడు వరకూ వాళ్ల చెల్లెలి పెళ్లయితే తప్ప చేసుకోనంటూ ఆగేడుట. ఇంతట్లోకి వాళ్లమ్మగారు పోవడం వల్ల ఏడాది సూతకం వొచ్చి ఆగేడుట. ఈ నెలాఖర్ని వాళ్లమ్మగారి సాంవత్సరీకం అయిపోగానే పెళ్లిచేసుకునే ఉద్దేశంలో ఉన్నాడని తెలిసింది. ఆ పిల్లాడు కొన్నాళ్లు నీ స్టూడెంటుట కదా! పైగా, కట్నాలూ కానుకలూ తీసుకోకూడదని ఉపన్యాసాలిచ్చి, వ్యాసాలు రాసి బహుమతులు తెచ్చుకున్నాట్ట. నువ్వు చెబితే తప్పకుండా వింటాడని బోలెడు ఆశపెట్టుకుని వొచ్చాను. కట్నం వొద్దని అతను అంటేకూడా మనకి కలిగిన కాడికి మనం ఇష్టపూర్వకంగా ఇస్తే కాదంటాడా అని నా ఐడియా. ఎలాగో మాటలు నడిపి వ్యవహారం సానుకూలం చెయ్యి బావా; నువ్వే కన్యాధార పోసి పుణ్యం కట్టుకుందుగాని!" అన్నారు బావగారు.

"ఆ అబ్బాయికి వయస్సయితే ముప్పయ్యొకటే గాని--" అని కొంచెం జంకేను.

"కాని; ఏమిటటా?"

"- కానీ ఏముంది? ముప్పయ్యేళ్లకే బట్టతలొచ్చేసింది అతగాడికి. చూసిచూడగానే ఇదేదో రెండో పెళ్లి బాపతులా ఉన్నాడని ఎవరికైనా అనిపించేస్తుంది. కాకి ముక్కుకి -" అని ఆ మీది మాట అన్లేదు నేను, ఊరికే వసంత వేపు మొహం తిప్పేను

"అతన్ని నేను కూడా ఎరుగుదును" అంది వసంత.

* * *

కామేశ్వర్రావు ఈవూళ్లోనే ఉన్నాడని నాకు తెలుసుగాని అతన్ని ఈ దృష్టితో నే నెన్నడూ చూళ్లేదు. బావగారి ఆశావాదం పూర్తిగా సమర్థనీయం కాదుగాని మరీ అంత నిరర్థకం కాదని కూడా అనిపించింది; నాలుగు పాయింట్లూ ఆలోచించేక. అందుకని రంగంలో దిగేను.

ఎమ్మెస్సీ పాసయ్యేక కామేశ్వర్రావు బయోకెమిస్ట్రీలో చిన్నకోర్సు చేసి మెడికల్ రిప్రెజెంటేటివుగా కుదురుకున్నాడని తెలిసింది. ద్వారకా నగర్ లో నెలకి ఏడు వందల రూపాయల అద్దె ఇస్తూ ఒక చిన్న యింట్లో సగం వాటాలో ఉంటున్నాడు. ఇన్నాళ్లూ చెల్లెలి పెళ్లికోసం ఆగడం వల్ల ఇంకా స్కూటరూ, టీవీ, అమర్చుకోలేదు. కంపెనీ వాళ్లు పెట్టించిన టెలిఫోనుంది. తల్లిపోయాక మేనమామా అత్తా వొచ్చి అతనితో ఉన్నారు. వాళ్లకి పిల్లల్లేరు.

"కామేశ కేంపెళ్లాడు. ఏమిటి, పని?" అని అడిగేడు, నేను చేసిన ఫోన్ కాల్ తీసుకున్న ఆ మేనమామ. "అది ఫోన్ లో చెప్పే భోగట్టా కాదు. నేనొచ్చి మాటాడతాను"అని వెంటనే బయల్దేరి వెళ్లేను.

"వాడికి పెళ్లి చెయ్యాలనే చూస్తున్నాం సార్. మీరు విన్నదంతా నిజమే. ఈ నెలాఖర్న మా చెల్లెలి సంవత్సరీకాలైపోతే సూతకం గడిచి పెళ్లికి పచ్చజెండా వూగుతుంది." అని నా సంగతి, బావగారి సంగతి, మా వసంత సంగతి వివరంగా అడిగేరు, దంపతులిద్దరూ. నా పిల్ల అందం, అణకువా, విద్య, వినయం, సంప్రదాయం, సంస్కారం వర్ణించి చెప్తే ఎంతో ఆశగా ఆపేక్షగా విన్నారు. బావుంది చేసు

బావుందన్నారు." మళ్లీ దయచేయ్యాలి తమరు, అబ్బాయి కేంప్ నించి ఈ రాత్రికే రావాలి మరి" అన్నారు.


"మా పిల్లని చేసుకోవాలేగాని అదృష్టం అతన్దే అవుతుంది" అన్నాను. "ప్రతి రాత్రి వసంతరాత్రి అని పాడుకోడమే ఆ అబ్బాయి పని!"అందామనుకున్నాను గాని అంత హాయిట్రిక్కి వాళ్లు తట్టుకోగలరని అనిపించక నోరు కట్టేసుకున్నాను.

ఆ ఇంటి గుమ్మందిగి నాలుగడుగులు నడిచేసరికి నాకు వెనగ్గా ఒక జీపు ఆగింది. "ఏమిట్రోయ్ సంగతి? కొంపతీసి ఈ ఇంట్లో వున్న కామేశ్వర్రావుతో పెళ్లి సమ్మంధం మాటాడ్డానికి గాని రాలేదు కద! అయినా, నా తెలివితెల్లారా; నీకు ఆడపిల్లలు లేదు గద; బతికిపోయేవు - ఫో! .... .... రా, జీపులో కూర్చో; ఇంటి దగ్గర దింపేస్తాను; నేనూ అటే వెళ్తున్నాన్లే" అన్నాడు; డ్రయివర్ సీట్లో కూర్చున్న నా స్నేహితుడు సర్వేశ్వర.శాస్త్రి.

ఉత్సాహం సాయంతో అంతా వివరించేను, శాస్త్రికి.

"వాళ్లతో నువ్వెక్కడ తూగ్గలవురా? -- నువ్వంటే నువ్వుకాదు; మీ బావగారే అయినను! కామేశ్వరావుకి తండ్రి సంపాదించిన ఆస్తి ఎలాగైతే ఏమీ లేదో, బాదరబందీలు కూడా అలాగే ఏమి లేవు. మంచి సంబంధమనే చెప్పుకోవాలి. ఐతే, వాడిప్పుడు ఏ సౌఖ్యం కోసమైనా ఆరు నెలలుకాదు; అరగంట కూడా ఆగేటట్టుగా లేడు. కట్నాలూ కానుకలూ తప్పా అంటూ ఉపన్యాసాలివ్వడం వ్యాసాలు రాయడం అదంతా పాతకథ. వెనకటి రోజుల్లో అయితే చేతిగడియారం, స్కూటరు, ఫ్రిజ్, కలర్ టివి, విసిఆర్, ఇంటిస్థలం, స్వంత ఇల్లు ఇవన్నీ కంఫర్ట్సు, లగ్జరీసూనూ. వాటి కోసం కొంత చమట పోడ్చి కొన్నాళ్లు వెయిట్ చేసి ఒకటి వొకటి సంపాదించుకోడానికి ప్రయత్నం చేసే లక్షణం ఉండేది. నీ మట్టుకు నువ్వు సర్వీసులో చేరిన ఏడేళ్లకి కదా మొదటిసారిగా రేడియో కొనుక్కున్నావు! అదీని వాయిదాల పద్ధతి మీద కొన్నావని కూడా నాకు తెలుసను. ఇప్పుడు అవన్నీ తక్షణం నెరవేరవలసిన కోరికలై కూర్చున్నాయి. పెళ్లయిన మర్నాటి ఉదయానికే అవన్నీ వొచ్చి ఇంట్లో అమిరిపోవాలి. మా అమ్మాయిని ఇద్దామని మాట్లాడితే బైట పడ్డను, వాళ్లు. ఇంటిస్థలం కొని ఇవ్వాలి. ఇల్లు కట్టడానికి అవసరం అయినంత డబ్బు ముట్ట చెప్పాలి. ఇంట్లో వస్తు సముదాయం అంతా ఇమీడియట్‌గా అలపరచాలి. అవన్నీ పెట్టించే ఖర్చులకోసం తను ఒక్కడూ తెస్తున్న జీతం సరిపోదు కనుక అమ్మాయి కూడా నెలకో రెండువేలు తెచ్చే ఉద్యోగం ఏదైనా చేస్తే మంచిది. నువ్వూ నేనూ అయితే జీతాల్లో కాణీ పరకా మిగిల్చి చేతి గడియారం దగ్గిర్నించీ ఇలా కొనుక్కున్నాం. ఇప్పుడు అదంతా మారి పోయింది. మొల్లో మొగతనపు చిహ్నం ఉండి మెట్రిక్లేషన్ సర్టిఫికేట్ చేతిలో ఉంటే చాలు, లక్షదాటుతోంది ఆ. నేను మొగపుట్టుక పుట్టేను; నన్నూ నా శక్తి సామర్థ్యాలనీ నమ్మి గా ఇల్లాలుగా రావడానికి సిద్ధపడే ఆడపిల అంటూ ఉంటే అది నావాళ్లు చూపించే ప్రేమకి ఆపేక్షకి కనీస ప్రతిఫలంగా దానికి రెండు పూటలా ఇంత అన్నం పెట్టి ఏడాదికో చీర కొనే మొగతనం నాకు ఉన్నాది అనే ధోరణి మెల్లిమెల్లిగా యువతరం ఆలోచనల్లోంచి తప్పుకుంటోంది రా, గోపాలా! ఇదీ, ఇవాల్టి వివాహ వ్యవస్థ ఏర్పరచుకుంటున్న నేపథ్యం. ఇంక నీ ఓపిక." అని చావు కబురు చల్లగా చెప్పేడు శాస్త్రి. (చావు కబురు కాదు; పెళ్లి కబురే.


నూరు రూపాయల వెల గల ఈ పుస్తకం కార్యదర్శి; విశాఖసాహితి, 26-9-388, పుడ్‌యార్డ్‌వీథి, విశాఖపట్నం-1 కి రాస్తే రూ.65=లకే.





"ఏం ఫరవాలేదు లెండి బావగారూ. ఎలాగోలాగ బేరమాడి సెటిల్ చేద్దాం. ఊరికే బెంగపెట్టుకూర్చుంటే పన్లు అవుతాయా? మీరు మీ పన్లు చేసుకుంటూ ఉండండి. ఇంకా నయం కాదూ, ఇప్పటికైనా వసంతని ఇక్కడ వొదిలి వెళుతున్నారు!" అని ధైర్యం చెప్పి ఆయన్ని ఆ రాత్రి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కించి ఇంటి కొచ్చేను.

రాత్రి రెండున్నర దాటింది. ఐనా నిద్దర రాలేదు. నెత్తి మీద పడ్డ బాధ్యతని చూసి బెదిరిపోయి నిద్దర చెడుర్చుకునే తత్వం కాదు, నాది; బాధ్యత నెరవేర్చే అవకాశం దొరికినందుకు ఆనందించే తత్వమే తప్ప. "నువ్వెళ్లి మీ అత్తతో బాటుగా గదిలో పడుకోవే, వసంతా!" అనినేను హాల్లో సోఫాకం బెడ్డు మీద వాలేను: పక్కనే ఉన్న పెద్దలైటు స్విచ్చి ఆఫ్ చేసేను గాని, సరిగ్గా ఎదురు గుండా గోడకి వేలాడుతున్న గ్రూప్ ఫొటో మీద పడిన అప్రయత్నమైనదృష్టి ఆ దృశ్యాన్ని మరోసారి చూడమంటే మళ్లా స్విచ్‌ని ఆన్ చేసేను.

ఆ గ్రూప్ ఫొటో ఆరేళ్ల నాటిది. అందులో ఐదుగురం ఉన్నాం. మంచి ఎన్లార్జిమెంటు అది. "ఎడమ నుండి కుడికి వరుసగా" మా ఆవిడ, నేను, వసంత, మా చెల్లెలు, మా అబ్బాయి.

కథలు వ్ర యడం ఎలా?

అనిశ్చితత్వమే కథకుడికి కుతుహలాన్ని, ఇతి వృత్తాన్నీ సంపాదించి పెడు తుంది. కాళ్ళు విరిగిన కు క్కపిల్లా, మూడో పెళ్లి చేసుకున్న మ సలివాడూ, పక్కింటి దు వాడితో హఠాత్తుగా లేచిపోయిన పతి వతా, న్యూరోసిస్‌తో ఆ త్మహత్య చేసుకున్న యువకుడూ, అమాయకుడూ - అందరూ కథవస్తువుకి ఉపయోగిస్తా . కథని ఊహించడం ఒక ఎత్తు, దాన్ని చెప్పడం మరొకటి. కథ చెప్పే విధాన మే కథకి అందాన్నీ, బలాన్నీ ఇస్తుం . దీనినే శైలీ, శిల్పం అంటారు. ఉత్తమ కథలతో గల పరిచయం వల్ల తన కథలలో ప్రతిభావంతుడైన రచయి త శిల్పాన్నీ, శైలినీ విశిష్టంగా రూపొందించుకోగలడు.

- బాల గంగాధర్ తిలక్.

శార్వరి సంకలనం నుంచి

మా ఆవిడ చిరునవ్వులో ఉన్నది గడుసుతనమో చిలిపితనమో నాకు ఆ ఫోటో ఎన్నివంద ల సార్లు చూసినా అర్థం కాదు. నాపక్కని నుంచున్న వసంత ఇంచు మించు నా అంత ఎత్తు. ఎవరో ఫోటో తీస్తారేమో అని బిగుసుకుపోయే రకం కాదు, వసంత; చనువుగా నా భుజం మీద చెయ్యేసి నుంచుంది. దానికి బేలన్స్‌గా మా చెల్లెలు మా అబ్బాయి జబ్బ పట్టుకు ముందుకి కొద్దిగా వొంగి వుంది. మా అ బ్బాయి కెమెరా లెన్స్ వైపు కాకండా ఇటువేపుకే చూస్తున్నాడు కా , అది నావేపు కావచ్చు మా ఆవిడ వేపు కావచ్చు; అంతే తప్పా వసంత వేపు అని అని పించదు.

ఆపక్కని వరసగా అన్నీ వసంత ఫోటోలు. ఏడేళ్ల పిల్లగా ఉన్నపుడు జబ్బల్తో కండ ల్తో, బుగ్గల్తో పుష్టిగా ఉన్నప్పటిది ఒకటి; పదేళ్ళ వయసప్పుడు లాగూ గవునూ మానేసి పరికిణీ జాకెట్టూ వేసుకున్న కొత్తల్లో ని, గిర్రున తిరిగి చప్పున కూచున్న ప్పుడు పరికిణీ బుట్టలా పర చుకుంటే తీపిమని క్లాప్ కొట్టినది. ఆ తర్వాత వసంతకి ఇరవై ఒక్క ఏళ్లప్పుడు మా అబ్బాయి, కోడలూ తనూ స్టూడియోలో తీయించుకున్నది. దాని కవతల ఆ మరుచటి ఏడాది వసంత డిగ్రీ పాస్ అనిపించు కున్నప్పుడు అద్దె గౌనూ అద్దె టోపీ వేసు కుని కాన్వొకేషన్ హాల్ లాన్స్‌లో తీయించుకున్నది, బహుశా అప్పుడు నేను చేసిన కోలాహలం - ఒసే వసంతా, నీ తల ఇంత ఫ్లాట్‌గా తయారైందేమే - అన్నది వసంతకి గుర్తు రాక పోతే బావుండును.

నా దగ్గిర పెరిగి నా అపేక్షకీ వాత్సల్యానికీ పాత్రు రాలైన వసంత. కామన్ సెన్స్ అంటే కామన్‌గా ఎవరికీ ఉండని సెన్స్ అని నేనంటే వెంటే స్పందించిన వసంత. పన్నెండేళ్ల వయస్సు దాటినా అర్ధరాత్రి దాటేక నాపక్కలోకి చేరి మామయ్యా నీదగ్గిర పడుకోవొద్దా అంటూ నాకొక చిన్నారి బిడ్డ, నన్ను అపేక్షగా గౌరవంగా చూసే ఆడ పేగు ఉందిలే అనే ధైర్యం కలగజేసిన వసంత. నాకా బట్టల మిల్లులో ఉద్యోగం ఎందుకుమామయ్యా నీ సెక్రటరీగా వేసేసుకుంటే బావుణ్ణు కదా అని నన్ను గొప్ప మానసిక సుఖం కోసం ప్రలోభ పెట్టిన వసంత.

ఎంతకని చూసేది! కాని ఎలా మరిచిపోయేది? ఎవడికిచ్చి ముడిపెడతానో గాని, వాడికి అర్హత ఉన్నాలేకపోయినా వాడి జీవితం "ప్రతి రాత్రి వసంత రాత్రి" అనే "పాటలాగ పాడాలి."....

* * *

"ఎంతమాట అన్నారు మేష్టారు! మీరునిజంగా నమ్మే అన్నారా మేష్టారూ!? మీ రవన్నీ నమ్మితే అంతకన్నా అవమానం నాకు వేరే ఉండదు మేష్టారు. ఇప్పుడు మీరు లెక్చరర్ కాకపోవచ్చు; నేను స్టూడెంట్‌నీ కాకపోవచ్చు. కాని మన మధ్య ఉన్న గురుశిష్యబంధం - డోంట్యూ థింక్ ఇటీజ్ సమ్ థింగ్ ఇటర్నల్?"

"మరి ఊరంతా అనుకుంటున్నారే, నీకు ఆశ ఎక్కువని?"

"అలా ప్రచారంలో పెట్టవలసొచ్చిందంటే మీరు కూడా నమ్మరు మేష్టారూ. ఒకఫైవ్ స్టార్ హోటల్ ఉందనుకోండి. అక్కడ ప్లేటు ఇడ్లీ ధర ఎంతుంటుంది? ఎనిమిది రూపాయలుండొచ్చు. సో టు సే అడ్డమైన వాళ్లూ వొచ్చేసి ఇడ్లీ పట్రా సాంబారు ఇంకొంచెం పొయ్యి అని న్యూసెన్స్ చెసకుండా ఆ ధరల్నలా ఫిక్స్ చేసి అన్‌వాంటెడ్ క్రౌడ్‌ని దూరంగా ఉంచుతారే తప్పా అది రియల్ కాదు మేష్టారూ. - నిజం; మీరెలా చెప్తే అలాగే! మీ మేనకోడలికి నా ఆకారం అసహ్యం కాకపోతే నాకంతేచాలు. మిగిలిన మర్యాదలన్నీ బాష్, బంకమ్, ఏర్ బబుల్!"

"థేంక్యూ, థేంక్యూమై చైల్డ్!!!" అని ఆనందంగా అరిచాను.

'ఛీ, ఛీ! ఏంటి మామయ్యా; చూడు! నేను, వసంతని. చైల్డ్ కాదు! "గో మేన్", "అరె, లుక్‌హియర్, మేన్" అంటావే - ఆ "మేన్!"

కళ్లు తెరిచాను. వసంత చెయ్యివదిలెయ్యాలని అప్పటికి గా తట్టలేదు. . .

"సారీ, వసంతా! ఏదో కల - నేనొక మొగబ్బాయి షేక్హాండిస్తున్నట్టు - "

"సర్లె." అంది వసంత అల్లరిగా బుంగమూతిపెట్టి. "న కొచ్చిన కల నువ్వే చూసినట్టు మాట్లాడుతున్నావు."

"నీకా, కలా? ఏంటది?"

వసంత ఓ పట్టాన చెప్పలేదు, తనకొచ్చిన కల ఏమిటో.

రాత్రి టి.వి.లో సెక్స్‌మార్పిడి ఆపరేషన్ గురించి చూపించేద ఆ సంగతి నాకు గుర్తు చెయ్యడం కోసం బోలెడు డొంకతిరుగుడు పెట్టింది.

"నువ్వేమో; నన్ను వొదిలించుకోవాలని - . ..... కేరళ తీస్కెళ్లి - . . . . . అదేదో హాస్పిటల్లో . . . . . ఆపరేషన్ చేయించేశావట...."

